క్లుప్తంగా

'విశ్వకర్మ' దరఖాస్తులపై విచారణ



ఊట్కూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పట్టణంలో దరఖాస్తులను బుధవారం అధికారులు వారి ఇంటికెళ్లి విచారణ చేపట్టారు. విద్యా అర్హతలు, దరఖాస్తు చేసుకున్న పథకం సంబంధించిన వివరాలను సేకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ధనుంజయ్‌గౌడ్, ఎంపీఓ రాజు, కార్యదర్శి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

ఊట్కూరు: కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని శ్రీరాంనగర్‌లో కాంగ్రెస్ కార్యకర్త బాలరాజుతల్లి భాగ్యమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజ్ఞేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, లింగం, రవికుమార్, అశోక్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



కృష్ణా: యువకులు సమాజసేవలో ముందున్నప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధిచెందేందుకు అవకాశం ఉంటుందని ఎస్‌ఐ నవీద్ అన్నారు. బుధవారం టైరోడ్డులో మెకానిక్ ఆంజనేయులు ఆధ్వర్యంలో యువకులు ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని ప్రాంభించేందుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం వేసవిలో జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి తాగునీటికి ఇబ్బందులు పడొద్దని చల్లని నీటిని అందించడం శుభపరిణామమన్నారు. ఇలాంటి సేవలు మరిన్ని చేయాలని అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యుత్ ఏఈ ధర్మతేజ, స్థానిక నాయకులు మణికంత, సుభాష్, గుండప్ప, వీరేష్, రవీంద్ర, జిందప్ప తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మక్తల్: ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆటోడ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టౌన్‌లో ఆటోలు, జీపులు నడిపే డ్రైవర్లు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా నడుపుకోవాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని, ప్రతి డ్రైవర్‌కు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డి, హెచ్‌సీ లాల్‌సింగ్, ఎల్లయ్య, నర్సింహ, రాజేందర్, అశోక్, చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు అడవి పందుల బెడద



మరికల్: చేతికొచ్చిన వరిపంటలను అడవి పందుల బెడదనుంచి కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. రాత్రి సమయంలో వరిపంటలోకి వస్తున్న అడవి పందులు పంటను ధ్వంసం చేసి తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. వాటినుంచి పంటను రక్షించుకునేందుకు పంట చుట్టూ చీరలను కట్టి కాపాడుకుంటున్నారు.

సంక్షేమ పథకాలు ప్రతి అర్చకుడికి అందాలి

మక్తల్: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి అర్చకుడికి ఇవ్వాలని దూపదీప నైవేద్య ఆర్చక సంఘం జిల్లా మఠధిపతి జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి జోషి రామచారి బుధవారం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక శ్రీమల్లికార్జున ఆలయం వద్ద అర్చకులు సమావేశం నిర్వహించారు. అర్చకులకు ప్రతి నెల వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వాన్ని కోరారు. అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిప్పయ్యస్వామి, శ్యాంసుందర్‌చారీ, సిద్దిరామయ్య, కృష్ణయ్యాచారి, వెంకటయ్యచారి, శివయ్యచారి, శ్రీకాంత్‌చారి, సంతోష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులపై ప్రతాపం

- ఆక్రమణ పేరుతో డబ్బాల తొలగింపు
- ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ వంద కుటుంబాలు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు
- ఎన్నికల కోడ్ తర్వాతే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం



బస్టాండ్ ఎదుట డబ్బాలను తొలగిస్తున్న చిరు వ్యాపారులు

మరికల్: రాజకీయ నాయకుల కబ్జాలపై కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు.. చిరు వ్యాపారులపై మాత్రం తమ ప్రతాపం చూపుతున్నారు. ఫలితంగా వంద కుటుంబాలు ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డాయి. మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట జీవనోపాధి పొందుతున్న వారికి సంబంధించిన డబ్బాలను తొలగించడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. బస్టాండ్ నిర్మాణం జరిగినప్పటి నుంచి అక్కడ కొందరు చిరు వ్యాపారులు డబ్బాలు, తోపుడు బండ్లను ఏర్పాటు చేసుకుని, జీవనం సాగిస్తున్నారు. 35 ఏళ్లుగా బతుకుబండి సాగిస్తున్న వారిని ఖాళీ చేయించి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. ఈమేరకు కలెక్టర్ ఆదేశాలు రావడంతో డబ్బాలను తొలగించేందుకు నోటీసులు జారీచేసి ఖాళీ చేయిస్తున్నారు.

ఎందుకు తొలగించాల్సి వచ్చింది..

బస్టాండ్ నిర్మాణం జరిగిన సమయంలో కొందరు రాజకీయ నాయకులు ఇక్కడ డబ్బాలు వేశారు. వాటిని కొన్నాళ్లు నడిపిన తర్వాత వారి డబ్బాలను చిరు వ్యాపారులకు అద్దెకు ఇచ్చారు. ఒక్కొక్క దుకాణానికి రూ. వెయ్యి నుంచి 3వేల వరకు అద్దె వసూలు చేస్తున్నట్లు కొందరు ఆరోపణలు చేస్తున్నారు. రెండేళ్ల క్రితం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు. దుకాణ సముదాయం కోసం పూనాదులు తవ్వారు. అప్పట్లో అక్కడ డబ్బాలు తొలగించకపోవడంతో వారు నిర్మాణ పనులు విరమించుకున్నారు. గత ప్రభుత్వం బస్టాండ్ ఆధునికీకరణ కోసం రూ. కోటి 50లక్షలు మంజూరు చేసింది. గత ఎమ్మెల్యే ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌ను మార్చడంతో అర్థాతరంగా పనులు నిలిచిపోవడంతో మరమ్మతు పనులు రద్దు చేశారు.

డబ్బాలు తొలగించడం బాధగా ఉంది



35ఏళ్ల నుంచి బస్టాండ్ ఎదుటే హోటల్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నాం. రోజుకు రూ. ఖర్చులు పోను రూ. 300 వస్తోంది. ఇప్పుడు డబ్బాలను తొలగించడంతో ఎలా బతకాలో అర్థం కావడం లేదు. ప్రస్తుతం దుకాణాలు నిర్మించే వరకు ఇక్కడే ఉండేటట్లు అధికారులు చూడాలి.

– తిరుపతమ్మ, చిరువ్యాపారి, మరికల్

ఖాళీ చేయించడం న్యాయం కాదు..



గత 25ఏళ్ల నుంచి బస్టాండ్ వద్ద పూల వ్యాపారం సాగిస్తున్నాను. డబ్బాలు ఖాళీ చేయాలని 20రోజుల క్రితం పంచాయతీ సిబ్బంది నోటీసులు జారీచేశారు. ఇప్పుడు డబ్బాలను తొలగించాలని ఒత్తిడి పెంచడంతో చేసేంది లేక తీసేస్తున్నాం.

– షరీఫ్, పూల వ్యాపారి, మరికల్

చిరు వ్యాపారులకే దుకాణాలు

కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలో ఉన్న 41దుకాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ముందుగా బస్టాండ్ ఎదుట తొలగించే పనులు చేపట్టాం. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత బస్టాండ్ ఎదుట షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ప్రస్తుతం ఉన్నా చిరు వ్యాపారులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారికే దుకాణాలను అప్పగించేందుకు అవకాశం కల్పిస్తాం.

– శ్యామ్‌సుందర్‌రెడ్డి, కార్యదర్శి, మరికల్

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



గుండుమాల్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

కోస్గి: గుండుమాల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా బోధనలో ప్రతిభ కనబర్చిన వారికి పాఠశాల తరుపున బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్పీ దస్తయ్య, పాఠశాల హెచ్‌ఎం, పాఠశాల ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

కృష్ణా: మండల పరిధిలోని హిందుపూర్‌లో ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి హెచ్‌ఎం అజయ్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమలో ఉపాధ్యాయులు మీరా కులకర్ణి, జ్యోతి, హనుమదాస్, ఉమ మహేశ్వర్, ప్రశాంతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కృష్ణాలో..

ఎక్సైజ్ అధికారుల దాడులు

మాగనూర్: మండలంలోని కొల్పూర్‌లో బుధవారం ఎస్‌ఐ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి 18బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ అబ్దుల్ ఖాదర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అనుమతి లేకుండా మద్యం అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మాగనూర్, కృష్ణ మండాలల ఆర్‌ఎంపీ, పీఎంపీ నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సురేష్, ఉపాధ్యక్షుడిగా రామకృష్ణ, కార్యదర్శి తాయప్పలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం ఎన్నుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఆదమరిస్తే.. ప్రమాదమే!



అమరచింత: పట్టణంలోని మేర్వరాజు కట్టల మిషన్ సమీపంలో రహదారిపై విద్యుత్ తీగలు బయటకి రావడంతో ఎప్పుడు విద్యుత్ ప్రమాదం జరుగుతుందో అన్న భయందోళనలు కలుగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. డివైడర్ల మధ్య ఉన్న వీధిలైట్ల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు రహదారిని తవ్వి వాటిలో పాతిపెట్టి కనెక్షన్ ఇచ్చారు. ప్రస్తుతం రహదారి దెబ్బతినడంతో విద్యుత్ వైర్‌లు పైకి వచ్చాయి. అటుగా కాలినడకన వెళ్తున్న వారు అజాగ్రత్తగా అడుగు వేస్తే విద్యుదాఘాతానికి గురికాక తప్పదు. అదే విధంగా వాహనాలు సైతం విద్యుత్ షాక్‌కు గురి అయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మక్తల్: మండల కేంద్రంలోని మంతన్‌గోడ్‌లో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1982–1984సంవత్సవరంలో ఇంటర్మీడియెట్ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. వారు కళాశాలలో చదువుకున్న జ్ఞాపకాలను గుర్తి చేసుకుని సంతోషపడ్డారు. అనంతరం శ్రీ కృష్ణమూర్తి కిరణ్ డయాగ్నిస్టిక్ సెంటర్ హైదరాబాద్ సహకారంతో 200మందికి ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు క్యాంప్ చైర్మన్ కృష్ణయ్యగౌడ్, రాజుల ఆశిరెడ్డి, అశోక్‌గౌడ్, మారుతిగౌడ్, వెంకట్‌రాంరెడ్డి, రాంగోపాల్, హుస్సెన్, వెంకటేష్‌గౌడ్, లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలు ముమ్మరం

- ఒకే రోజు రూ.15.96లక్షలు సీజ్
- మహబూబ్‌నగర్‌లో ఐదు చోట్ల ప్రత్యేక చెక్‌పోస్టులు ప్రారంభం
- జడ్చర్లలో మద్యంతో పాటు సారా సీజ్



పానగల్ మండలం కొత్తపేట స్టేజీ వద్ద పట్టుబడిన నగదు



నంచర్ల గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్ క్రైం/అడ్డాకుల: సార్వత్రిక సమరానికి షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎంసీసీ) అమల్లోకి వచ్చింది. ఇందుకోసం ప్రత్యేక నిఘా బృందాలను కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. జిల్లా పోలీస్ శాఖ నగదు అక్రమ రవాణా, మద్యం పంపిణీకి అడ్డుకట్ట వేసేలా పోలీసులు చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సహకారంతో అనుసంధానమైన కమాండ్‌కంట్రోల్ కేంద్రంలో సిబ్బంది 24గంటల పాటు కెమెరాల ద్వారా అందుతున్న సమాచారాన్ని పరిశీలన చేయనున్నారు.

– ప్రధానంగా నగదు, మద్యం తరలించే పలు రకాల వాహనాలను ముమ్మరంగా సోదాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రతి పోలీస్‌స్టేషన్ వారీగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ప్రధాన రోడ్లతో పాటు చౌరస్తాలు, మండల కేంద్రాల్లో విస్తృతంగా తనిఖీలు చేయగా రూ.15.96లక్షల నగదు పట్టుబడింది. నంచర్లగేట్ వద్ద వాహనాల తనిఖీల్లో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ గాంధీనాయక్ పాల్గొన్నారు. రూరల్ పోలీసులు భగీరథ కాలనీ వద్ద విశ్రాంత ఉద్యోగి రామ్‌లాల్ నుంచి రూ.9లక్షలు పట్టుకున్నారు. మహమ్మదాబాద్ పోలీసులు రూ.1,34,500, అడ్డాకుల టోల్ గేట్ వద్ద రూ.1.18లక్షలు సీజ్ చేశారు. సీసీకుంట రూ.2.20లక్షలు స్వాధీనం చేసుకున్నారు. దేవరకద్రలో రూ. 2.22 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ నాగన్న తెలిపారు. కురువ చంద్రకళ ప్లాస్టిక్ కవర్లో నగదును తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. టూటౌన్ పోలీసులు హనుమాన్‌నగర్‌లో 16లీటర్ల మద్యం సీజ్ చేసి బెల్ట్ దుకాణం నిర్వహించే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. దీంతో పాటు హన్వాడ, కోయిలకొండ మద్యం సీజ్ చేయగా, జడ్చర్లలో సారాతో పాటు మద్యం సీజ్ చేశారు. ఇక జిల్లాలో ఇప్పటి వరకు రూ.17,51,500నగదు, 126.4లీటర్ల మద్యం సీజ్ చేశారు.

వనపర్తి జిల్లాలో..

పాన్‌గల్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కొత్తపేట స్టేజీ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.3.47 లక్షల నగదును సీజ్ చేసినట్లు ఎస్‌ఐ వేణు తెలిపారు. ఎలాంటి రశీదు లేకుండా బొలెరా వాహనంలో వెళ్తున్న కొందరు నగదు తీసుకవెళ్తుండగా గుర్తించి సీజ్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి రూ.50 వేలు కంటే ఎక్కువ నగదును వెంట తీసుకెళ్లాలంటే రశీదులు, బ్యాంకు కౌంటర్ ఫైల్స్ తప్పనిసరిగా ఉండాలని ఎస్‌ఐ సూచించారు.

అమరచింత: జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద బుధవారం వాహనాల తనిఖీలో రూ.1.11లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ సురేష్‌కుమార్ తెలిపారు. పెబ్బేరు నుంచి నర్వ మండలం వైపు బైక్‌పై వెళ్తున్న రామచంద్రారెడ్డిని తనిఖీ చేయగా నగదు లభించినట్లు తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



పల్లెర్లలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు



మాగనూర్‌లో..

మద్దూరు: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైనా పల్లెర్ల, నందిపాడ్, లక్కయిపల్లి గ్రామాల్లో బుధవారం కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛ వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నట్లు మద్దూరు –2 ఎస్‌ఐ శ్యాంసుందర్ తెలిపారు. ప్రజలకు ఎన్నికలపై అభద్రతభావం లేకుండా భరోసా కలిప్తామని ఆయన తెలిపారు.

మాగనూర్: ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్‌ఐ అబ్దుల్ ఖాదర్ అన్నారు. బుధవారం మండలంలోని నేరడుగోమ్, కొల్పూర్ గ్రామాల్లో పోలీసులు సాయుధ కేంద్ర బలగాలతో ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు..ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బేటీ బచావో.. బేటీ పడావో' అవగాహన



మాట్లాడుతున్న జిల్లా కో-ఆర్డినేటర్ నర్సింహులు

కోస్గి: బాలికలకు ఉన్నత విద్య అందించడం మనందరి బాధ్యత అని మహిళ సాధికారత కేంద్రం జిల్లా కో–ఆర్డినేటర్ నర్సింహులు సూచించారు. ఈ మేరకు బుధవారం గుండుమాల్ మండల కేంద్రంలో బేటీ బచావో.. బేటీ పడావో పథకం అమలులో భాగంగా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మైనార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలంటే నేటికి చిన్నచూపు ఉందని, బాలికల రక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషిచేయాలన్నారు. బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు సమగ్రంగా వివరించారు. తల్లిదండ్రులు ఆడమగతేడా లేకుండా తమ పిల్లలను సమాన దృష్టిలో చూడాలన్నారు. కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో గర్భిణులకు సీమంతం



మద్దూరులో ..



ఎడివెల్లిలో సీమంతంలో పాల్గొన్న గర్భిణులు

మద్దూరు: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమం అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ పరిధిలోని గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అలాగే ఇద్దరు చిన్నారులు అన్నప్రాసన, ముగ్గరు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గర్భిణులు తీసుకోవాల్సిన ఆహార, జాగ్రత్తలను ఆమె వివరించారు.

ఊట్కూరు: మండలంలోని ఎడివెల్లిలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ మేరకు.. సూపర్‌వైజర్ గీత మాట్లాడుతూ.. గర్భిణులు పౌష్టికాహారాన్ని విధిగా భుజించాలని నిత్యం పాలు, గుడ్లు, మొలకెత్తిన విత్తనాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, అన్నపూర్ణ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకే..



శ్రీధర్‌గౌడ్, ఆన్సీ శ్రీధర్‌కు అవార్డు పత్రాలను అందిస్తున్న సంస్థ ప్రతినిధులు

ఆత్మకూర్: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫేయిర్ కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆత్మకూర్‌లోని ఎంవీరామన్ పాఠశాలలో బుధవారం రెండో రోజు నిర్వహించిన సైన్స్ ఫేయిర్ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రముఖులు సందర్శించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ డాక్టర్ మొగిలి శ్రీధర్‌గౌడ్, ప్రిన్సిపాల్ ఆన్సి శ్రీధర్ విద్యార్థులను అభినందించి వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, విండో అధ్యక్షుడు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కోటేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ వండర్ బుక్ రికార్డు కైవసం

ఎంవీరామన్ హైస్కూల్‌కు అరుదైన గౌరవం లభించింది. పాఠశాల 35 వసంతాల ఉత్సవాల సందర్భంగా ఇక్కడి విద్యార్థులు 650 రకాల సైన్స్ ఎక్స్‌పో ప్రదర్శించడంతో ఇంటర్నేషనల్ వండర్ బుక్ రికార్డు నెలకొల్పి అవార్డును దక్కించుకుంది. ఈ మేరకు సంస్థ జాతీయ ప్రతినిధి బింగి నరేంద్ర, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ చేతులమీదుగా అవార్డు, ప్రశంసాపత్రం పాఠశాల చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, ప్రిన్సిపాల్ ఆన్సీ శ్రీధర్‌కు అందజేశారు.

ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు

ఆత్మకూర్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు బుధవారం రాత్రి స్థానిక మస్‌జిదే ఇమాదుల్ ఉలూంలో స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మౌలాన జియా ఉర్‌రహ్మాన్ ప్రపంచ శాంతి కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రహ్మతుల్లా, మీసేవ ఫిరోజ్, మహ్మద్‌రఫీ, కరెంటు ఇస్మాయిల్, సనసాదీఖ్, హనీఫ్, ఖుద్దూస్, కాదర్, అఫ్రోజ్ పాల్గొన్నారు.

చేరికల కమిటీ ఏర్పాటు

స్టేషన్ మహబూబ్‌నగర్: డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి బుధవారం నియోజకవర్గ నూతన చేరికల కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ కన్వీనర్‌గా సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, కోకన్వీనర్‌గా అబ్దుల్ సిరాజ్‌ఖాద్రీ, సభ్యులుగా ఎస్.వినోద్‌కుమార్, ఎ.సంజీవ్ ముదిరాజ్, ఎస్‌పీ.వెంకటేశ్, ఆనంద్‌గౌడ్, ఎం.సురేందర్‌రెడ్డి, నియమించినట్లు తెలిపారు.